క్లుప్తంగా

విత్తన శుద్ధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రైతు శిక్షణకేంద్రం వ్యవసాయాధికారి తులసి

మునగపాక: విత్తనశుద్ధిపై రైతులు అవగాహన పెంచుకోవాలని అనకాపల్లి జిల్లా రీసోర్స్‌సెంటర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి తులసి తెలిపారు. మండలంలోని తోటాడ ఆర్బీకేలో శుక్రవారం రైతులకు విత్తనశుద్ధి, వేసవి దుక్కులు, నారుమడుల తయారీ తదితర విషయాలపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి, వ్యవసాయ విస్తరణాధికారి లక్ష్మి,వీవోఏ భవాని,రైతులు ఆదినారాయణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీ విత్తనాల పంపిణీ



వాడ్రాపల్లిలో రైతులకు విత్తనాలు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు

మునగపాక: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. వాడ్రాపల్లి ఆర్బీకేలో శుక్రవారం ఆయన రైతులకు రాయితీపై విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే విత్తనాలు,ఎరువులు అందుబాటులోకి వచ్చాయన్నారు. వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి, వీఏఏ తులసి తదితరులు పాల్గొన్నారు.

నేడు చౌడువాడలో హౌసింగ్ డే

కోటవురట్ల: చౌడువాడలో శనివారం హౌసింగ్ డే నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న కాలనీలో పర్యటించి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుంటామని, అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు హాజరు కావాలన్నారు.

'ఉక్క'రిబిక్కిరి

కోటవురట్ల: సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. శుక్రవారం 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు. వడగాడ్పులకు ఉక్కపోత తోడవడంతో అల్లాడిపోయారు. రహదారులు నిర్మానుష్యంగా మారాయి. సాయంత్రం 6 గంటలైనా వడగాడ్పుల తీవ్ర తగ్గకపోవడంతో ఉక్కిరిబిక్కిరయ్యారు.


రోడ్డుకు మరమ్మతులు చేయాలి



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మునగపాక: పూడిమడక రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతూ శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ అనకాపల్లి–అచ్యుతాపురం రోడ్డు అధ్వానంగా ఉందని చెప్పారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాశిరావు,వియ్యపు రాజు,శంకరరావు,సత్తిబాబు, దేముడుబాబు,సత్యనారాయణ,ఈశ్వరరావు, రామారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తుప్పల తొలగింపు



తుప్పల తొలగింపు పనులను పరిశీలిస్తున్న ఎస్ఐ దీనబంధు

రాంబిల్లి: కృష్ణంపాలెం నుంచి సంతపాలెం వరకు రాంబిల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా గల తుప్పల తొలగింపు పనులను శుక్రవారం నిర్వహించారు. సంతపాలెంకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కె.చిన్న సహకారంతో రాంబిల్లి పోలీసులు ఈ పనులు చేపట్టారు.ఈ పనులను ఎస్ఐ దీనబంధు పరిశీలించి, సహకరించిన చిన్నను అభినందించారు.

సీఎం జగన్ ఉద్యోగుల పక్షపాతి

- ఎమ్మెల్యే బాబూరావు
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు, ఉద్యోగులు

నక్కపల్లి/ఎస్‌రాయవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి ప్రభుత్వమని, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్‌చేయడంతో పాటు పలు హామీలను నెరవేర్చారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శుక్రవారం కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వివిధ ప్రభుత్వ శాఖల ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగులతో గెట్ టుగెదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులంతా తమ సమస్యలు పరిష్కరించిన సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో ఏనాడు ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెట్టలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు, వీవోఏలకు వేతనాలు పెంచినట్టు చెప్పారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగఅవకాశం కల్పించారని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించారని తెలిపారు. నాలుగులక్షల సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేశారని, దాదాపు 10వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ చేయడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు. కరోనా కారణంగా మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం కల్పించారని తెలిపారు. కంపెనీల్లో స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం తీసుకువచ్చారన్నారు. మాది ఫ్రెండ్లీ ప్రభుత్వమని బాబూరావు తెలిపారు. ఏపీఎన్జీవో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామరాజు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిందని చెప్పారు. ఉద్యోగుల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యఉద్యోగుల(కాంట్రాక్ట్) సంఘనాయకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ 20 ఏళ్ల కల ఈ నాటికి నెరవేరుతోందని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులంతా సీఎం జగన్‌కు రుణపడి ఉంటారన్నారు. అనంతరం ఉద్యోగులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయల అభివృద్ధిసంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ సీనియర్‌నాయకులు శీరం నర్సింహమూర్తి, పోలిశెట్టి ఈశ్వరరావు, నూకినాయుడు, బాబూరావు,శ్రీపతిరాజు, గురునాథరావు, ఉద్యోగులసంఘనాయకులు డీవీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం



బ్యాగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

మునగపాక: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు.మండలంలోని టి.సిరసపల్లిలో శుక్రవారం వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాక అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. భవిష్యత్తులో వలంటీర్లకు సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు. అన్ని సేవలను స్థానికంగా అందించాలనే ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు.ఈ వ్యవస్థ వచ్చాక ప్రజలకు సకాలంలో సేవలందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ విజయం సాధించి, జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మరింతగా సంక్షేమ పథకాలు అమలుకావడంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు తీస్తుందన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలు వలంటీర్ల కృషి వల్ల అర్హులందరికీ అందుతున్నాయన్నారు. సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి,ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్,వైఎస్సార్‌సీపీ నేతలు పాలమరశెట్టి నాయుడు అప్పలనాయుడు, నాగప్పారావు, వీరప్పారావు,మద్దాల జగ్గారావు, బొడ్డేడ జగ్గప్పారావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం సుకుమారవర్మ సొంతసొమ్ముతో కొనుగోలు చేసిన బ్యాగ్‌లను వలంటీర్లకు అందజేశారు.

రానున్నది జగనన్న ప్రభుత్వమే

'గడపగడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బాబూరావు



చినదొడ్డిగల్లులో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి: ఎంతమంది ఎన్ని యాత్రలు చేసినా 2024లో మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలో చినదొడ్డిగల్లులో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులను కలిశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. అమ్మఒడి, రైతు భరోసా, వైఎస్సార్‌చేయూత, కాపు నేస్తం, వైఎస్సార్ ఆసరా, పింఛన్లు, డ్వాక్రా రుణమాఫీ వంటి పథకాల అందుతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే డబ్బులు నేరుగా మా బ్యాంకు ఖాతాల్లోనే పడుతున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించినట్టు స్థలాలు పొందిన తెలిపారు. తమకు వికలాంగుల పింఛన్లు మంజూరు చేయాలని కొంతమంది కోరారు.వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిచి వీరికి వికలాంగ ధ్రువీకరణపత్రాలు అందజేయడంతోపాటు, పింఛన్లకు సిఫారసు చేయాలని వచ్చే నెల నుంచి పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు ఎన్ని యాత్రలు చేసినా వచ్చేది జగనన్న ప్రభుత్వమేనన్నారు. చంద్రబాబు మాదిరిగా బూటకపు హామీలు, వాగ్దానాలు ఇవ్వడం, ఎన్నికల కోసమే పథకాలు ప్రకటించడం వంటి మోసాలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ,ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్‌ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ,ఎంపీటీసీ తోట సత్తిబాబు, సర్పంచ్ ఆనందరావు, బీసీ సెల్‌నాయకులు శీరం నర్సింహమూర్తి, వెలగా బాబ్జి, తాతబాబు, ఎంపీడీవో సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

– ఎమ్మెల్యే రమణమూర్తి రాజు



సిరసపల్లిలో ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

మునగపాక: ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా కృషి చేసినట్టు ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. మండలంలోని టి.సిరసపల్లిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా అందిన లబ్ధితో కూడిన బుక్‌లెట్‌లు అందజేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షలు కేటాయిస్తున్నట్టు చెప్పారు . ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు శత శాతం అమలు చేస్తున్నట్టు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా మంజూరుతో పాటు ఇంటి నిర్మాణానికి సాయం అందజేస్తున్నామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి,ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నేతలు పాలమరశెట్టి వీరప్పారావు, నాగప్పారావు,నాయుడు అప్పలనాయుడు,మద్దాల జగ్గారావు,బొడ్డేడ జగ్గప్పారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారంతో ముగిసిన నేపథ్యంలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు,డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలను పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రకాశరావు

మునగపాక: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.ప్రకాశరావు కోరారు. మండలంలోని వెంకటాపురంలో సచివాలయ సిబ్బంది,వలంటీర్లతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23 న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేలా కార్యక్రమం రూపకల్పన జరిగిందన్నారు. అర్హత ఉండి పథకాలు రాకుంటే వారికి అవకాశం కల్పించేందుకు ఈ కార్యక్రమం అందుబాటులోకి తీసుకువస్తున్నారని చెప్పారు. సర్పంచ్ సుందరపు తాతాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, వీఆర్వోల సంఘ రాష్ట్ర కోశాధికారి బొమిరెడ్డిపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మోహినిలక్ష్మి, వీఆర్వో నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రామభద్రరాజు కుటుంబ సభ్యులకు పరామర్శ



తంగేడులో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

కోటవురట్ల: ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ ఆర్.ఎస్. రామభద్రరాజు కుటుంబ సభ్యులను పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు పరామర్శించారు. రామభద్రరాజు దశోహం కార్యక్రమం శుక్రవారం తంగేడులో నిర్వహించారు. కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాల నుంచి వచ్చిన పలువురు రామభద్రరాజు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రామభద్రరాజు కుమారుడు సతీష్‌రాజును ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, గొల్ల బాబూరావు, కన్నబాబురాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.కె.రాజు, మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ రామచంద్రరాజు, పార్టీ నాయకులు సత్యనారాయణరాజు తదితరులు ఉన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం శోభారాణి

యలమంచిలి: విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన సమూల మార్పులు తీసుకొచ్చారని పురుషోత్తపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి అన్నారు.పాఠశాలలో శనివారం నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో అధిక మార్కులు సాధించిన ఎం.కుమారి,సీహెచ్. సతీష్,ఎస్.జయలక్ష్మిలకు ప్రశంసా పత్రం,మెడల్స్ అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణ, ఎస్.నానిబాబు, ఆర్.వి.మహేశ్వరావు, సుధారాణి, అనురాధ, సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అణుకులో సమస్యలు పరిష్కరించండి



ఎంపీడీవో కాశీ విశ్వనాథరావుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కోటవురట్ల: అణుకు గిరిజన గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సీపీఎం నాయకులు, గిరిజనులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ అణుకులో 40 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయని, కనీససదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జి.డేవిడ్‌రాజ్, ఎం.నానాజీ, గిరిజనులు టి.కొండబాబు, ఎం.సూరిబాబు, టి.రాజుబాబు, టి.శ్రీను, ఎం.దాసు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరుల 181వ ఊంజల్‌సేవ

అనకాపల్లిటౌన్ : గవరపాలెం శ్రీగౌరీపంచాయతన దేవస్థానంలో గౌరీపరమేశ్వరుల 181వ ఊంజల్‌సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ, పొందూరు సూర్యనారాయణశాస్త్రి, శేషు, సాయి, వేదపండితులచే నిర్వహించారు. పెంటకోట బాలకృష్ణ, శకుంతల, కుమారుడు సంతోష్, రామలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఉంజల్‌సేవ జరిగింది. దేవస్థానం అధ్యక్షుడు సన్యాసినాయుడు, కార్యదర్శి రమణాజీ, కోశాధికారి శివసూర్యనారాయణ పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం



మూలపేటలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

మునగపాక: ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి పి.అనిల్‌కుమార్ సూచించారు. మూలపేట పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన 104 శిబిరంలో ఆయన వైద్య పరీక్షలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. శిబిరాన్ని సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు పరిశీలించారు. సీహెచ్‌వో దేవకాంత,ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉమా సాంబశివుల కల్యాణం

కశింకోట : స్థానిక కస్పావీధిలో వెలసిన ఉమా సాంబశివుని ఆలయంలో శుక్రవారం రాత్రి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాంబశివుడు, ఉమాదేవిల ఉత్సవ విగ్రహాలను పూలు, ఆభరణాలతో అలంకరించి శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ వేదపండితులు కొడుకుల బాలకృష్ణ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. స్వామి వారి ఆలయంలో ప్రధాన లింగరూప స్వామిని అందంగా పూలతో అలంకరించారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ,ఎంపీటీసీ బుజ్జి

మునగపాక: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ తెలిపారు.జెడ్పీటీసీ,ఎంపీటీసీ,ఎంపీపీల నిధులు రూ.9లక్షల వ్యయంతో మండలంలోని అరబుపాలెం ముసిలితల్లి గుడి నుంచి చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

20న ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

పాయకరావుపేట: ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ఈనెల 20న ప్రజావేదిక నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎ.సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రస్తుత సంవత్సరం మార్చి వరకు చేపట్టిన పనులపై మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు ప్రజావేదికను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



కె.వెంకటాపురంలో విద్యార్థులకు జేవీకే కిట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు



జగనన్న విద్యకానుక కిట్లను పంపిణీ చేస్తున్న చిక్కాల రామారావు

పాయకరావుపేట: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని, ప్రతి విద్యార్థికి ఉన్నతమైన విద్యను అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయమని ఉత్తరాంధ్ర జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మండలంలోని పెంటకోట జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, ఉప సర్పంచ్ చిక్కాల బాబు, ప్రధానోపాధ్యాయులు జయప్రద, విద్య కమిటీ చైర్మన్ గేదెల చిన్న అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల బంగారు భవిష్యత్తుకు కృషి

కోటవురట్ల: ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తయారయ్యాయని ఎంపీటీసీ కాళ్ల రత్నం అన్నారు. కె.వెంకటాపురం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం జగనన్న విద్యా కానుక కిట్లు అందజేశారు. ఎంపీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిన్నారులకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జోష్, వైఎస్సార్ సీపీ నాయకులు గొల్లు చిట్టిబాబు, పైల నాని, అడిగర్ల రామకృష్ణ, పైల శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

– ఎంపీపీ బోదెపు గోవింద్

యలమంచిలి: విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందజేస్తోందని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు.ఏటికొప్పాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భర్త సేనాపతి రాము,ఎంపీటీసీలు నగిరెడ్డి అచ్చియనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరణం రవి,స్కూల్ కమిటీ చైర్మన్ రమణ పాల్గొన్నారు.

పండగలా జగనన్న విద్యా కానుక పంపిణీ

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం,జగన్నాథపురం,దోసూరు ఉన్నత పాఠశాలల్లో, రావిపాలెం,వెంకటాచలం,నడింపల్లి,నునపర్తి,ఇరువాడ,దోసూరు మండల పరిషత్ పాఠశాలల్లో శుక్రవారం జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. పండగలా ఈ కార్యక్రమం జరగడంతో ఆ పాఠశాలలు సందడిగా మారాయి. హరిపాలెం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సూర్యకాంతం, ఎం.సూర్యనారాయణ, ఎంపీటీసీ జ్యోతిర్మయి,ప్రసాద్,పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.శివ, దోసూరు ఉన్నత పాఠశాలలో కోఆప్షన్ జెడ్పీ సభ్యుడు నర్మాల కుమార్,నర్మాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ జి.వి.వి రమణమూర్తి రాజు(శ్రీనుబాబు), వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, ఎంఈవో ఎం.సూర్యారావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. సూర్యనారాయణ, హెచ్‌ఎం వేణుగోపాల్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వర్మ పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు జగనన్న విద్యాకానుక కిట్లు శుక్రవారం పంపిణీ చేశారు. నెల్లిపూడిలో సర్పంచ్ సురేష్ వర్మ, ముకుందరాజుపేటలో వియ్యపు శ్రీను, సీహెచ్‌ఎల్‌పురంలో కర్రి రాజబాబు, దేవవరంలో గొర్ల రాఘవకుమారి, పెదతీనార్లలో మైలపల్లిశ్రీను, రమణయ్యపేటలో కర్రిశ్రీను తదితరులు విద్యార్థులకు కిట్లు అందజేశారు.



మాట్లాడుతున్న శ్రీనుబాబు



హరిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యాకానుక అందిస్తున్న దృశ్యం



నెల్లిపూడిలో జేవికే కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సురేష్